
ప్రేమాలయం
అడపా చిరంజీవి

# ప్రేమాలయం

రచన

**అడపా చిరంజీవి**

9989043117

రచయిత చిరునామా:

**అడపా చిరంజీవి**

302, శ్రీసాయి నివాస్, ప్లాట్ నెం. 4,
ఎల్.ఐ.సి. కాలనీ, శ్రీనగర్ కాలనీ పోస్ట్,
హైద్రాబాద్ - 73.

e-book (kinige.com): May, 2014

© సర్వ హక్కులు రచయితవి.

కవర్ డిజైన్: **యం. స్వామినాథ్**
9246565264

బుక్ వర్క్: **హరి ప్రసాద్**

వెల: రూ. 90/-



శ్రీకృష్ణదేవరాయ పబ్లికేషన్స్,
302, శ్రీసాయి నివాస్, ప్లాట్ నెం. 4,
ఎల్.ఐ.సి. కాలనీ, శ్రీనగర్ కాలనీ పోస్ట్,
హైద్రాబాద్ - 73.

# అడపా చిరంజీవి - రచనలు

1. గాలిబంగ్లా
   (జ్యోతిచిత్ర వారపత్రిక సినిమా నవలల పోటీలో ఉత్తమ ద్వితీయ బహుమతి రూ. 2,500/- గెలుపొందిన రచన)
2. ట్రంప్ కార్డ్
3. మృత్యుసింహాసనం
   (ఆంధ్రభూమి వారపత్రిక నవలల పోటీలో కన్సోలేషన్‌బహుమతి రూ.2,500/- గెలుపొందిన అడ్వెంచరస్ థ్రిల్లర్ నవల))
4. హవేలి
   (ప్రియదత్త వారపత్రిక సీరియల్)
5. మృతసంజీవిని
   (ఉదయం దినపత్రిక సీరియల్)
6. యమడేంజర్
   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)
7. ఆఖరి క్షణం
   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)
8. మరణ ముహూర్తం
   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)
9. ప్రేమపోరాటం
   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)

10. నిశాచరుడు
11. రాబందుల రాజ్యం
12. సహస్రాక్షుడు
13. మరణ సరిహద్దు
14. దోషి
15. క్షణమొక యుగం
16. చీకటి కళ్లు
17. యమధర్మం
18. కింజోరి
19. యమపాశం
20. ది జంగిల్
21. ప్రవరాఖ్యుడు
22. కపాలదుర్గం

    (చిన్నారిలోకం మాసపత్రిక సీరియల్)

23. మేరానామ్ జోకర్

    (హాస్యకథా మణిహారం)

24. వనరాణితో రేరాజు

    (శృంగార కథామంజరి)

25. ఈకథకు ముగింపు లేదు

    (కరుణ రస కథామాలిక)

26. దెయ్యాలతో దెబ్బలాట

    (భయానక రస కథాజగత్తు)

# ప్రేమాలయం

'అప్పుచేసి పప్పుకూడు' అన్న సామెత కోటప్పకి సరిగ్గా సరిపోతుంది. అందులో అతను సిద్ధ హస్తుడు. అప్పు అనే మాట వినిపిస్తే చాలు కోటప్ప చెవులు నిక్కబొడుచుకుంటాయి. పప్పుకూడు ఎప్పుడెప్పుడు తింటానా అనే ఆతృతతో అతని నోరు ఊరిపోతుంది. అప్పుకి, పప్పుకి వున్న అవినాభావసంబంధం ఏమిటో కోటప్పని చూస్తే తెలిసిపోతుంది.

కోటప్ప కొండమీద పుట్టాడని అతనికా పేరు పెట్టారు వాళ్ల పెద్దలు. ఆ కొండ ఎత్తెంతో తెలీదుగానీ కోటప్ప కోరికలు మాత్రం ఆకాశానికి నిచ్చెనలు వేస్తుంటాయి. భూమ్యాకాశాలకి నిచ్చెనవేసి, అది తనొక్కడు

మాత్రమే ఎక్కేసి, పొరపాటున వెనక ఎవడైనా ఎక్కేస్తూ ఉంటేగనుక - పై మెట్టుకి చేరాక నిచ్చెన కూల్చేయాలనుకునే దరిద్రపు మనస్తత్వాన్ని జీర్ణించుకున్న నికృష్టపు పెద్దమనిషి కోటప్ప.

అతను ఆస్తులు సంపాదించకపోయినా రెండు మూడు లక్షల అప్పు మాత్రం నిర్భయంగా చేసేశాడు. అప్పు అంటే చాలామంది నిప్పులా భయపడతారు కానీ కోటప్ప మాత్రం అప్పుని అమృతభాండంలా చూస్తాడు. 'అప్పిచ్చువాడు వైద్యుడు' అని ఎవరన్నారోగానీ కోటప్ప మాత్రం అప్పిచ్చువాడు దేవుడు అంటాడు.

కోటప్పకి అప్పులు చేసే ఖర్మ పట్టిందంటే, ఆస్తులేమీ లేవా అనుకోవడానికి ఏమీ లేదు, తండ్రి తాతల నుంచి సంక్రమించిన ఆస్తిని హారతి కర్పూరం చేసేసి చెతులెత్తేసాడు కోటప్ప. అప్పటినుంచి అప్పు మంత్రాన్ని పఠిస్తూ, అప్పుచేసి పప్పు కూడు తింటున్నాడు. అప్పులోనే అతడికి సౌఖ్యం ఉంది, సంతోషం ఉంది.

కోటప్ప తండ్రి ధర్మారావు సీతారామపురంలో పెద్ద భూస్వామి. వందల ఎకరాలకు వారసుడు. కాని ఆయన ఆస్తిని తన వారసుల కంటే కూడా ప్రజలకే ఎక్కువ పంచేశాడు. దానధర్మాలు చేయడంలో ధర్మారావు భారతంలో కర్ణుణ్ణి మరిపించేవాడని ప్రతీతి. అడిగినవాళ్లకు లేదనకుండా సహాయం చేశాడు. అడగని వాళ్ల అవసరాన్ని గుర్తించి ఆదుకున్నాడు. కుడిచేతితో చేసే దానాన్ని ఎడమచేతికి తెలియు నిచ్చేవాడు కాదు. సీతారామపురం ఒక్కచోటే కాదు, ఆ చుట్టుపక్కల పల్లెల్లో ప్రజలు ఎవరైనా కష్టాల్లో వుంటే ఆదుకునేవాడు. ధర్మారావు అంటే దేవుడు అనేవారు. దానకర్ణుడనీ, ధర్మరాజని కూడా చెప్పుకునేవారు. ధర్మారావు చేసిన సహాయానికి ప్రతిఫలం ఆశించేవాడు కాదు. ఆయనకి పొగడ్తలంటే కిట్టేది కాదు. 'నాకు దేవుడిచ్చినదాంట్లో నీకు కాస్త

ఇస్తున్నానంతే..' అనేంత గొప్ప మనసున్న మనిషి ధర్మారావు. మానవత్వం మూర్తీభవించిన మహోన్నతుడు. కిరీటం లేని మహారాజు.

ఎవరికి ఎలాంటి సమస్యలొచ్చినా, గొడవలొచ్చినా ధర్మారావు దగ్గరకి పరుగెత్తుకుని వచ్చేవారు. గొడవ పడిన ఇరువైపులవాళ్లని 'మీరు నా మాట వింటారా!' అని ఒకే ఒక్క మాట అడిగేవారు. ఆయనంటే అందరికీ భయం. భక్తి, నమ్మకం. ధర్మారావు మాటకి మారుమాట్లాడకుండా తలలు వూగించేవాళ్ళు. వాళ్ల గొడవని ధర్మారావు అందరి ఎదుట పంచాయితీ పెట్టేవాడు కాదు. ఎవ్వరికీ తెలియనివ్వకుండా తన ఇంటిలోపలే గుట్టుగా వాళ్ల సమస్య పరిష్కారమయ్యేలా ధర్మం చెప్పేవారు! ఆ ఊసు మళ్లీ ఎవ్వరి దగ్గరా ఎత్తేవారు కాదు. పొరపాటున ఎవరైనా ఆ గొడవ గురించి మాట్లాడుకోవడం వింటే, వాళ్లని తిట్టేవాడు. అదే మరెవరైనా అయితే - తను తీర్పులు చెబుతున్నాడు కదాని ధర్మరాజులా ఇదయిపోయి పంచాయితీ పెట్టి మీసాలు మెలేసేవాళ్ళు. ధర్మారావు కాబట్టి గొడవలు గుట్టుగా పరిష్కరించేవాడు. ధర్మారావుకి ఎప్పుడూ సాధారణంగా కోపం వచ్చేది కాదు. కానీ కోపం వచ్చిందంటే మాత్రం పట్టలేం. ఎవరైనా సరే భయపడి చచ్చేవాళ్లు.

దానాలుచేస్తూ పోవటంవల్ల ధర్మారావు ఆస్తికూడా కొండలా కరిగిపోయింది. చివరికి కొన్ని లక్షల ఆస్తి మాత్రం మిగిలింది. ఆ మిగిలిన ఆస్తిని తన ప్రథమ సంతానం అయిన కూతురికి, ఇద్దరు కొడుకులకీ సరిసమానంగా పంచేశాడు. ఆ ముగ్గురి పెళ్ళిళ్లు చేసేసి, సంతృప్తిగా కన్నుమూశాడు. ధర్మారావు మరణవార్త విని ఆ చుట్టుపక్కల ఊళ్ల జనమంతా ప్రభంజనంలా తరలి వచ్చారు. కంటికి మంటికి ఏకధాటిగా విలపించారు. పుణ్యాత్ముడైన ధర్మారావు దేవుడి దగ్గరకి వెళ్లిపోయినా ఎంతోమంది హృదయాల్లో మంచి మనిషిగా, చరిత్రలో నిలిచిపోయాడు.

అలాంటి మహామనిషి కడుపున పుట్టినవాడే - ఈ అప్పుల కోటప్ప! దర్జాలకు, ఆడంబరాలకు చిన్నతనంనుంచి అలవాటుపడిన కోటప్ప తన తండ్రి ఇచ్చిన ఆస్తిని హారతి కర్పూరం చేసేశాడు. కుటుంబాన్ని పోషించుకోవటానికి మరో మార్గం లేక అప్పులు చేయడానికి అలవాటు పడి, చివరికి అప్పుని ఒక వ్యసనంగా మార్చుకున్నాడు. నిజానికి కోటప్పకి అప్పులు చేసే అవసరం లేనేలేదు. అతని ఆర్థిక పరిస్థితి తెలిసిన కోటప్ప అక్కయ్య అతనికి, అతని కుటుంబానికి సర్వం సమకూర్చింది. అయినా తన వెనకటి బుద్ధిని మానుకోలేని కోటప్ప అప్పులు చేయడం మానలేదు. ఆ విధంగా అప్పు వ్యసనానికి అతను బానిస అయ్యాడు.

ఉదయమే నిద్రలేచి శుచిగా స్నానం చేసి వచ్చాడు కోటప్ప. లక్ష్మీదేవి పటం ముందు నిలబడి భక్తిగా కళ్లు మూసుకున్నాడు. “అమ్మా... లక్ష్మీదేవీ... నా డబ్బు అవసరాలు నీకు తెలుసు కదా తల్లీ....నీకు వీలు కుదిరితే ఈరోజు మా అక్కయ్యలాంటి వాళ్లనుంచి డబ్బు అప్పనంగా వచ్చే మార్గం చూడు తల్లీ... అలా కుదరకపోతే, అప్పు ఇచ్చే మంచి పార్టీని చూపించు తల్లీ...'' అంటూ కళ్లు తెరిచి, రెండు చెంపలూ ఓసారి వాయించుకుని లక్ష్మీదేవికి నమస్కరించాడు కోటప్ప.

“ఏవండీ...ఏవండీ...'' అంటూ కోటప్ప భార్య పిలుపు అతనికి అరుపులా వినిపించింది.

“అబ్బబ్బ.. కొద్ది క్షణాలు ప్రశాంతంగా ఆ అమృతవల్లి లక్ష్మీదేవిని మనసారా కోరికలు కోరుకోనివ్వరు కదా?'' అని విసుక్కుంటూ, “ఆ... వస్తున్నా...'' అంటూ లక్ష్మీదేవికి మరో నమస్కారం చేసి, పూజ గదినుంచి బయటికి వచ్చాడు కోటప్ప. “కొంపలంటుకుపోయినట్టు ఏమిటా అరుపులు. పూజ చేసుకుంటున్నప్పుడు ఆటంకం కలిగించొద్దని నీకెన్ని సార్లు చెప్పేను...'' అంటూ భార్య నిర్మలని కసురుకున్నాడు.

"ఇది మరీ బావుంది. పిలిస్తే ఒక తప్పు. పిలవకపోతే ఒక తప్పు..." అంటూ నొచ్చుకుంది నిర్మల.

"సరే సరే... ఇంతకీ ఎందుకు పిలిచావో చెప్పి తగలడు..."

"మీకోసం వీరయ్యశెట్టిగారొచ్చారు...."

కోటప్ప మొహంలో సంతోషం కదలాడింది. "అలాగా! మరా మాట ముందే చెప్పవే?"

"నన్నసలు చెప్పనిస్తే కదా!"

"సర్లేగాని, వీరయ్యశెట్టికి జీడిపప్పు ఉప్మా అంటే చాలా ఇష్టం. కాస్త ఎక్కువ జీడిపప్పు వేసి ఉప్మా చేసి పంపించు. ఈ లోపల ఆయనతో మాట్లాడుతూ వుంటాను" నిర్మలకి చెప్పేసి గబగబా ముందు గదిలోకి వెళ్లాడు.

హాలులాంటి విశాలమైన పెద్దగది. సోఫాలు, కుర్చీలు అందంగా అమర్చి వున్నాయి. గదిలో ఓ పక్కగా మేడమీదికి మెట్లు ఉన్నాయి. ఎదురుగా వున్న గోడకి కోటప్ప తల్లిదండ్రుల ఫోటోలు ఉన్నాయి.

కుర్చీలో కూర్చుని వున్న వీరయ్యశెట్టి కోటప్పని చూసి లేచి నిలబడ్డాడు. ఆ గౌరవం కోటప్పనిబట్టి వచ్చింది కాదు, అతని తండ్రి ధర్మారావుని బట్టి వచ్చింది. కోటప్ప అక్కగారైన కన్నాంబగారిని బట్టి వచ్చింది.

"కూర్చోండి...కూర్చోండి శెట్టిగారు పొద్దున్నే వచ్చారు. ఏమిటి విశేషాలు..." అంటూ చిరునవ్వుతో పలకరించాడు కోటప్ప.

"విశేషాలేం వుంటాయండి..." అంటూ చేతులు నలుపుకుంటూ నసిగాడు వీరయ్యశెట్టి. "మీరివ్వాల్సిన పాతబాకీ ఇప్పటివరకు లక్ష

రూపాయలు జమయ్యింది. మీరేమీ అనుకోకుండా బాకీ చెల్లుచేస్తానంటే నా ఇబ్బందులు గట్టెక్కుతాయి''

“మీకు ఇబ్బందులేమిటండీ'' అని కోటప్ప అడిగేసరికి ఓ బలవంతపు నవ్వు నవ్వాడు వీరయ్యశెట్టి. “అలా అనకండి కోటప్పగారూ... డబ్బు ఇబ్బందులు ఎవరికైనా సహజమే... ఈమధ్య మా కిరాణా వ్యాపారం సరిగా సాగడం లేదండీ... పెట్టిన పెట్టుబడంతా పులుసులో పోసినట్టు మాయం అయిపోతుంది. అసలూ కనిపించకుండా, లాభం మిగలకపోతే ఇక వ్యాపారం ఏం చేస్తాం చెప్పండి''

“మీరు వ్యాపారం చెయ్యలేకపోవడం ఏమిటండీ! వ్యాపారంలో మీరు సిద్ధహస్తులు. ఒకవైపు వెచ్చాలు అమ్ముతారు. మరోవైపు వడ్డీ వ్యాపారం చేస్తారు. ఇంతకీ ఈనెల వడ్డీ మీరు పట్టుకెళ్లేరా, లేదా?''

“ఎంతమాట. నాలుగు రోజుల క్రితమే మీ ఇంటికొచ్చి తీసుకున్నాను'' చెప్పాడు వీరయ్యశెట్టి.

సాధారణంగా ఎవరైనా అప్పిచ్చినవాడి ఇంటికెళ్లి సొమ్ముగానీ, వడ్డీగాని చెల్లిస్తారు. కానీ ఇక్కడ అప్పిచ్చినవాడే బాకీ వసూలు కోసం వస్తాడు. కోటప్ప వంశానికున్న పేరు ప్రతిష్టలు అలాంటివి మరి! ధర్మారావుగారిని బట్టి ఆ మర్యాద, మన్నన. ఇదే వీరయ్యశెట్టి, బయటివాళ్లమీద మండిపడి, రంకెలేసి, ముక్కుపిండి అసలూ, వడ్డీ వసూలు చేస్తాడు. కోటప్ప దగ్గర మాత్రం మెత్తగా, ముంగిలా మాట్లాడతాడు. ఒక్కమాటలో చెప్పాలంటే ధర్మారావుగారు చేసుకున్న పుణ్యఫలమే ఆయన పిల్లలకు శ్రీరామరక్ష అయింది.

“రెండు మూడు మాసాల్లో మీ లక్ష రూపాయలు పువ్వుల్లో పెట్టి ఇస్తాను, పట్టుకుపోండి'' ఆ లక్షా ఇప్పుడే ఇచ్చేసినంత ధీమాగా చెప్పాడు

కోటప్ప.

"ఎంతమాట మీ దగ్గర డబ్బు ఎక్కడికి పోతుందండీ, బ్యాంకులో వేసుకున్నట్టే. కానీ నా అవసరం చెప్పాను. ఎలాగైనా సరే సర్దుబాటు చేస్తే బతికిపోతాను"

"సరే అయితే... సాయంత్రం వచ్చి మీ లక్షా పట్టుకెళ్లండి"

"మీరు నన్ను అపార్థం చేసుకోవటం లేదు కదా!" నసిగాడు వీరయ్యశెట్టి.

"లేదు లేదు. అలాంటిదేమీ లేదు"

"అయితే శెలవు మరి..." అంటూ లేచి నిలబడ్డాడు వీరయ్యశెట్టి.

"ఆగండాగండి. మీకు జీడిపప్పు ఉప్మా అంటే ఇష్టం కదా! కాస్త రుచి చూసి వెళ్లవచ్చు" అని కోటప్ప అనగానే ఠక్కున కూర్చున్నాడు వీరయ్యశెట్టి. అప్పటికే అతని నాసికాపుటాలకి నేతి జీడిపప్పు ఘుమఘుమలు సోకాయి.

ఉప్మా ప్లేటులున్న ట్రేతో అక్కడికొచ్చింది పనిమనిషి రంగమ్మ. ఆమె పేరు మోటుగా వుందిగాని వయసు మాత్రం పాతికేళ్లు. యవ్వనబిగి ఆమె అణువణువునా కనిపిస్తుంది. రంగమ్మ ఛాయ నలుపయినా, మొహం కళగా వుంటుంది.

వీరయ్యశెట్టిని టిఫిన్ ప్లేట్ తీసుకోమని చెప్పి, తనో ప్లేటు అందుకున్నాడు కోటప్ప. కాస్త ఉప్మా నోట్లో వేసుకున్నాడు వీరయ్యశెట్టి "అమ్మగారు చేసిన ఉప్మా అమృతం సుమండీ... నోట్లో వేసుకుంటే కరిగిపోతుంది"

మొహమాటానికి నవ్వాడు కోటప్ప.

వాళ్లిద్దరూ ఉప్మా తింటుండగా అక్కడ ప్రత్యక్షమయ్యాడు - కోటప్ప గుమస్తా భద్రయ్య. "అయ్యా నమస్కారం" అంటూ కోటప్పకి అభివాదం చేసి, ఇద్దరి ప్లేట్లవైపూ మార్చి మార్చి చూడసాగాడు. అతడి అవస్త గ్రహించిన కోటప్ప మరో ప్లేటుతో ఉప్మా తెమ్మని రంగికి చెప్పాడు.

ఆ ముగ్గురూ ఉప్మా తిన్నాక, మూడు గ్లాసులతో కాఫీ తెచ్చి వాళ్లకిచ్చింది రంగమ్మ.

"భద్రయ్యా...." కాఫీ తాగుతూ అతనివైపు చూశాడు కోటప్ప.

"అయ్యా" అంటూ కాఫీ వేడిగా వుండేసరికి గ్లాసులో ఊదుకుంటున్న భద్రయ్య తలెత్తి చూశాడు.

"వీరయ్యశెట్టిగారి బాకీ మొత్తం ఈరోజే తీర్చేయాలి. మన దగ్గర డబ్బు ఎంతుందో చూడు" హుందాతనంగా చెప్పాడు కోటప్ప.

"అయ్యా...మీరు మరచినట్టున్నారు...నిన్న పట్నంనుంచి వచ్చిన మీ స్నేహితులు శంకరంగారు డబ్బు అవసరమని మిమ్మల్ని సహాయం అర్థిస్తే ఆయనకి రెండు లక్షలు సర్దుబాటు చేసిన విషయం మీరు మరచినట్టున్నారు"

"అవును కదూ! ఆ విషయం మర్చిపోయాను భద్రయ్యా... తస్సాదియ్యా... ఇప్పుడెలా? సరే, ఓ పనిచెయ్యి... వరాహమూర్తి దగ్గరనుంచి లక్షా యాభైవేలు అప్పుతెచ్చి, లక్ష రూపాయలు వీరయ్యశెట్టి గారికి యిచ్చేయ్, బాకీ తీరిపోతుంది. మనకి వ్యాపారంలోకి ఓ యాభైవేలు అవసరముంది..."

"వరాహమూర్తిగారికి యిచ్చే వడ్డీరేటు ఎంతండీ?" ఆసక్తిగా అడిగాడు వాళ్ల మాటలు విన్న వీరయ్యశెట్టి.

"నూటికి అయిదు రూపాయలు..." ఠకీమని చెప్పాడు కోటప్ప.

ఆశ్చర్యంతో వీరయ్యశెట్టి కళ్ళు పెద్దవయ్యాయి. అతని గుబురు మీసాలు మెలితిరిగి ఉన్నాయి. బక్క పలచగా, తోస్తే ఎగిరిపోయేలా వుండే వీరయ్యశెట్టికి అంత పెద్ద గుబురు మీసాలెందుకో ఎవరికీ అర్థంకాదు.

"కోటప్పగారూ... ఏంటండీ ఇది, నా దగ్గరైతే గీసి గీసి బేరాలాడతారు. నాకు మూడు రూపాయలు మించి వడ్డీ ఇవ్వరు. ఆ వరాహమూర్తికి మాత్రం అయిదు రూపాయలు ఇస్తానంటున్నారు. అయిదు రూపాయలు వడ్డీ అయితే నేనే ఇస్తాను కదా!" అంటూ ముఖం చిన్నబుచ్చుకున్నాడు వీరయ్యశెట్టి.

"ఆ వడ్డీరేటుకి మీ దగ్గర తీసుకోవడానికి నాకేం అభ్యంతరం లేదు. కానీ మీకు వ్యాపారంలో ఏవో ఇబ్బందులున్నాయన్నారు కదా! మరి డబ్బు సర్దుబాటు చెయ్యడం మీకు కష్టం కదూ!"

ఇబ్బందిగా మొహంపెట్టి ఓ వెకిలి నవ్వు నవ్వాడు వీరయ్యశెట్టి. "దాందే ముందండీ. వ్యాపారం అన్నాక ఆ మాత్రం ఆటుపోట్లు తప్పవు. నేనెలాగో పాట్లుపడి, సర్దుబాటు చేస్తాను. మీకేమాత్రం కావాలి?"

"అయితే ఓ పని చెయ్యండి, నేనెలాగూ మీకు లక్ష బాకీ వున్నాను. మరో యాభైవేలు నా చేతికిచ్చి, లక్షా యాభైకి నూటికి అయిదు రూపాయలు వడ్డీరేటు చొప్పున పత్రం రాసుకోండి"

వీరయ్యశెట్టి మొహంలోకి కళ వచ్చింది. "అలాగేనండి..." అంటూ తల తాటించి, తన చేతికి వేలాడుతున్న తోలు బ్యాగులోంచి డబ్బు తీసి, లెక్కపెట్టి యాభైవేల రూపాయలు కోటప్ప చేతికి అందించాడు.

"కోటప్పగారూ... మిమ్మల్నో మాట అడుగుదామనుకుంటూనే

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Premalayam**

* * *